క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే రాక

నూతనకల్ : మండల పరిషత్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే మందుల సామేల్ సోమవారం ముఖ్య అతిథిగా హాజరవుతున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్థానికులు

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ గ్రామానికి చెందిన మచ్చ వెంకటమ్మ ఇటీవల మృతిచెందింది. దీంతో బాధిత కుటుంబానికి గ్రామానికి చెందిన అర్వపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డు రామలింగయ్యయాదవ్, గ్రామ మాజీ సర్పంచ్ దబ్బేటి జ్యోతిరాణితో పాటు పలువురు గ్రామస్తులు ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇటికాల సాయిలు, మచ్చ కృష్ణ, మచ్చ సైదులు, మచ్చ శ్రీను, మచ్చ వెంకన్న, గడ్డం శ్రీను, మచ్చ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మాల మహానాడు నాగారం మండల అధ్యక్షుడిగా జాన్‌వెస్లీ



నాగారం : మాల మహానాడు నాగారం మండల నూతన కమిటీని ఆదివారం తిరుమలగిరిలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల మహానాడు మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన పేరుమళ్ల జాన్ వెస్లీ, ఉపాధ్యక్షుడిగా నీరటి స్వామిదాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బందెల శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు జాన్ వెస్లీ మాట్లాడారు. మాలల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన మాల మహానాడు సంఘం నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు గంట లక్ష్మణ్, గంట సందీప్, మద్దెల ప్రభుదాస్, గంట యాకుబ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మద్దిరాల : మండల పరిధిలోని 11కేవీ ఫీడర్‌కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ రమేష్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని మామిండ్లమడవ, తుంగతుర్తి మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామాలకు సోమవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు మండల అధ్యక్షుడిగా కృష్ణ



ఆత్మకూర్(ఎస్) : ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా మేడి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మేడి కృష్ణ మాదిగ రెండవసారి ఎన్నికయ్యారు. అధికార ప్రతినిధిగా మిరియాల చిన్ని మాదిగ, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి గంగరాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా పిడమర్తి ఉమేష్ మాదిగ, బొల్లంపల్లి అంజయ్య మాదిగ, కార్యదర్శిగా ఎడవల్లి కార్తీక్ మాదిగ, ములకలపల్లి నరేష్ మాదిగ, సంయుక్త కార్యదర్శిగా ములకలపల్లి కిరణ్ మాదిగ ఎన్నికయ్యారు. అదేవిధంగా మహాజన సోషలిస్టు పార్టీ మండల అధ్యక్షుడిగా వీరమల్ల నవీన్ మాదిగ, అధికార ప్రతినిధిగా పిడమర్తి శ్రీను మాదిగ, ఉపాధ్యక్షుడిగా బచ్చలకూరి జానయ్య మాదిగ ఎన్నికయ్యారు. వారికి ఎమ్మార్పీఎస్ జిల్లా కోఆర్డినేటర్ యాతాకుల రాజన్నమాదిగ, ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు చింత వినయ్‌బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముల్కలపల్లి రవి మాదిగ నియామక పత్రం అందించారు.

అరెస్ట్ చేయడం సరికాదు

నేరేడుచర్ల : కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో జరిగిన ఘటనలో గిరిజనులను అరెస్ట్ చేయడం సరికాదని బీఆర్ఎస్ హుజూర్‌నగర్ ఎస్టీ సెల్ అధ్యక్షుడు లావూడ్యా శ్రీనునాయక్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లగచర్లలో 40లక్షల రూపాయల భూమికి రూ.4లక్షలు మాత్రమే ఇస్తామని అనడంతో ప్రజలు తిరగబడ్డారని పేర్కొన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు బానోతు సాయి, బచ్చలకూరి నాగశేఖర్, నాగులవంచ వాసు, కొత్త నాగయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శ్రీనునాయక్

అదును చూసి.. ధరలు పెంచి

- భారీగా పెరిగిన వరికోత యంత్రాల అద్దె ధరలు
- గంటకు రూ. 3200లకు పెంచిన వైనం
- చెప్పిన ధర ఇస్తేనే పంట కోత



వరి పంటను కోస్తున్న యంత్రం

పెన్‌పహాడ్ : కోతకొచ్చిన పంట చేతికొచ్చే వేళ ఖర్చులు తడిసి మోపెడవుతున్నాయి. వరికోత మిషన్ల అద్దెలకు రెక్కలొచ్చాయి. వరికోత మిషన్ల యజమానులు గంటకు రూ.3200 తీసుకుంటూ రైతులను దోచుకుంటున్నారు. డీజిల్ ధరలు పెరగకున్నా మిషన్ల యజమానులు ఇష్టానుసారంగా ధరలను పెంచడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఒకవైపు పంటను కాపాడుకోవాలనే తపనతో రైతులు ఆరాటపడుతుండగా. మరోవైపు మిషన్ల కొరతతోపాటు కూలీలు, రవాణా చార్జీలు పెరగడంతో రైతుల పరిస్థితి దయనీయంగా మారింది. డీజిల్, పెట్రోలు ధరలను సాకుగా చూపుతూ మిషన్ల యజమానులు చార్జీలను భారీగా పెంచుతున్నారు.

యంత్రాలపైనే ఆధారం..

వరి కోతలకు 90శాతం పైగా రైతులు యంత్రాలనే వాడుతున్నారు. అదే సమయంలో రైతుల అవసరాలను సొమ్ము చేసుకునేందుకు మిషన్ల యజమానులు ధరలను పెంచారు. వరికోత మిషన్ల కొరత తీవ్రంగా ఉండటంతో గంటకు రూ.3200 వరకు ధరను పెంచారు. గత వర్షాకాలంలో వరి కోతలు కోసేందుకు టూవీలర్ హార్వెస్టర్ మిషన్‌కు గంటకు రూ. 2500 తీసుకోగా.. ఇప్పుడు దానిని రూ. 2800లకు పెంచారు. తడి నేలల్లో సైతం వరి కోసే ట్రాక్ యంత్రానికి గతంలో గంటకు రూ. 3000లు ఉండగా.. ఇప్పుడు రూ.3200లకు పెంచారు. దీంతో పాటు గడ్డిని కట్టేందుకు బేలర్ మిషన్ల యజమానులు గతంలో కట్టకు రూ.40 తీసుకోగా ఇప్పుడు ఆ ధరను రూ.50కు పెంచారు. ధాన్యాన్ని బస్తాల్లోకి, ట్రాక్టర్ల మీదకు చేర్చేందుకు కూలి కూడా రెట్టింపయ్యింది. ధాన్యాన్ని రైతుల ఇళ్ల వద్దకు తీసుకెళ్లేందుకు ట్రాక్టర్ల యజమానులు కూడా రవాణా చార్జీలను భారీగా పెంచారు. ఈ ఖర్చుల వల్ల చివరకు తమకు మిగిలేది అప్పులు మాత్రమేనంటూ రైతులు ఆవేదన చెందుతున్నారు.

ధరలు తగ్గించాలి

డీజిల్ ధరలు కూడా పెరగక ముందే కోత మిషన్ల యజమానులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారు. పంటను కోసేందుకు గంటకు రూ.3000లు ఉంటే ఏకంగా రూ.3200లకు ధర పెంచారు. అసలే పంటల దిగుబడి తగ్గి పెట్టుబడులు మీద పడుతుంటే ఇలా ధరలు పెంచడం పద్ధతి కాదు.

– వెంకన్న, సింగారెడ్డిపాలెం, రైతు

మిషన్ భగీరథ జలాల పునరుద్ధరణ



అర్వపల్లిలో వస్తున్న నీళ్లు

అర్వపల్లి : తుంగతుర్తి నియోజకవర్గానికి వారం రోజులుగా నిలిచిపోయిన మిషన్ భగీరథ జలాల పునరుద్ధరణ ఎట్టకేలకు ఆదివారం జరిగింది. వారం రోజుల కిందట పాలేరు రిజర్వాయర్ వద్ద మంచినీటి పథకాల మోటార్లు కాలిపోవడంతో నీళ్లు నిలిచిపోయాయి. నియోజకవర్గంలోని తుంగతుర్తి, నూతనకల్, జాజిరెడ్డిగూడెం, మద్దిరాల, నాగారం మండలాలకు నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ విషయమై సాక్షిలో వారం రోజులుగా నిలిచిన నీటి సరఫరా అనే శీర్షికన కథనం ప్రచురితమైంది. దీంతో ఆశాఖ ఉన్నత అధికారులు స్పందించి వెంటనే మోటార్ల మరమ్మతు కార్యక్రమాన్ని పూర్తి చేయించారు. నీటి సరఫరాను పునరుద్ధరించారు. ప్రస్తుతం అన్ని గ్రామాలకు భగీరథ జలాల సరఫరా తిరిగి యథావిధిగా ప్రారంభమైంది.

హిందూ చైతన్య రథయాత్రను జయప్రదం చేయాలి

అర్వపల్లి : అయోధ్య నుంచి మొదలైన హిందూ చైతన్య రథయాత్ర మంగళవారం జాజిరెడ్డిగూడెం మండలానికి చేరుతుందని బీజేపీ మండల సీనియర్ నాయకుడు వేముల సత్తయ్య తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. అయోధ్య రాముడిని దర్శనం చేసుకోలేని వారి కోసం ఈ రథయాత్ర జరుగుతుందని చెప్పారు. శ్రీరాముడి ప్రతిమలను ఈ రథంలో ఉంచి ఊరేగింపుగా బయలుదేరిందని తెలిపారు. అర్వపల్లి, కొమ్మాల, కాసర్లపహాడ్ తదితర గ్రామాలలో ఈ రథయాత్ర జరుగుతుందని, ప్రజలు ఇంటింటికీ నీళ్లారబోసి హారతులిచ్చి స్వాగతం పలకాలని కోరారు.

రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడికి సన్మానం



వెంకన్నను సన్మానిస్తున్న నాయకులు

అర్వపల్లి : డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్ తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడిగా నియమితులు కావడంతో ఆదివారం ఆయనను సూర్యాపేటలో తుంగతుర్తి ఎమ్మెల్యే సామేల్, మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. సన్మానించిన వారిలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు సామ అభిషేక్ రెడ్డి, జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ ఇందుర్తి వెంకట్ రెడ్డి, చిప్పలపెల్లి యాదగిరి తదితరులు ఉన్నారు.

వెంకన్నను కలిసిన కాంగ్రెస్ నాయకులు

రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్నయాదవ్‌ను ఆదివారం సూర్యాపేటలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం కలిసారు. ధాన్యం కొనుగోళ్లు వేగవంతం అయ్యేలా చూడాలని కోరారు.

యాసంగి సాగుకు సన్నద్ధం

- వరి నారుమడులు సిద్ధం చేస్తున్న అన్నదాతలు
- ఈసారి జాజిరెడ్డిగూడెం మండలంలో 25 వేల ఎకరాల్లో వరి సాగు అంచనా



సీతారాంపురం-బొల్లంపల్లి మధ్య హైవే వెంట దున్నిన పొలం



పర్సాయపల్లి వద్ద ..

అర్వపల్లి : యాసంగి సాగుకు అన్నదాతలు సన్నద్ధమవుతున్నారు. వానాకాలం వరికోతలు ఓ వైపు పూర్తి కావస్తుండగా.. మరో వైపు రైతులు యాసంగి సీజన్‌కు వ్యవసాయ భూములను సిద్ధం చేసుకునే పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఈ నెల 15నుంచి యాసంగి సీజన్ మొదలైంది. చలి ప్రారంభం కాక ముందే నార్లు పోసుకుంటే ఏపుగా పెరుగుతాయనే నమ్మకంతో రైతులు పొలాల దున్నకాలు ప్రారంభించారు. అయితే ఈ ప్రాంతంలో పంటల సాగుకు గోదావరి జలాలే ఆధారం. గత వానాకాలం సీజన్‌లో పంటలకు పూర్తి స్థాయిలో గోదావరి జలాలను విడుదల చేశారు. ఈసారి కూడా అదే రీతిలో గోదావరి జలాలు వస్తాయనే నమ్మకంతో అన్నదాతలు యాసంగి పనులను మొదలు పెట్టారు.

గోదావరి జలాల షెడ్యూల్ కోసం ఎదురుచూపు..

యాసంగి సీజన్‌కు గాను గోదావరి జలాల విడుదలకు సంబంధించి నీటి పారుదల శాఖ ప్రతి సీజన్‌లో షెడ్యూల్ విడుదల చేస్తుంది. అయితే ఈసారి నీటి విడుదలపై షెడ్యూల్ రావాల్సి ఉంది. ఈ సీజన్‌లో జాజిరెడ్డిగూడెం మండలం నందు సుమారు 25 వేల ఎకరాల్లో వరి పంటలు, 200 ఎకరాల్లో ఆరుతడి పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. అయితే తుంగతుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా గోదావరి జలాలతో సుమారు 1.10 లక్షల ఎకరాల ఆయకట్టు సాగుకానుంది. కాగా వానాకాలం సీజన్‌లో మండలంలో 1000 ఎకరాల్లో సన్నధాన్యం సాగైంది. అయితే వేసవిలో నీటి లభ్యత తక్కువగా ఉండటం వలన సన్నధాన్యాల సాగు తగ్గనుంది. ఇప్పటికే మండల వ్యాప్తంగా రైతులు యాసంగికి పొలాలు దున్నుకుంటున్నారు. నీటిపారుదల శాఖ అధికారులు గోదావరి జలాల విడుదలకు సంబంధించి షెడ్యూల్‌ను విడుదల చేయాలని అన్నదాతలు కోరుతున్నారు.

గోదావరి జలాలే ఆధారం



గోదావరి జలాలపై ఆధారపడి పంటలు సాగుచేసుకుంటున్నాను. ఇప్పటికే యాసంగి పనులు ప్రారంభించాను. నీటి విడుదల షెడ్యూల్ ప్రకటిస్తే దీని ప్రకారం పంటలు సాగు చేసుకుంటాం. నాకు సాగునీటి వసతి లేదు. వెంటనే నీటి విడుదల షెడ్యూల్‌ను ప్రకటించాలి.

– సుంకరి వెంకన్న, రైతు సీతారాంపురం

రాష్ట్ర స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉంది



యాసంగి సీజన్‌కు సంబంధించి ఈ ప్రాంతానికి గోదావరి జలాల విడుదల షెడ్యూల్‌కు అధికారులు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. వేసవి దృష్ట్యా సాగునీటి కొరత ఏర్పడనున్న నేపథ్యంలో రైతులు పూర్తిగా వరిసాగుపై ఆధారపడకుండా ఆరుతడి పంటలు కూడా సాగుచేసుకోవాలి. నీటి విడుదల షెడ్యూల్ వచ్చే నెలలో వచ్చే అవకాశం ఉంది.

– ఎం. సత్యనారాయణ, బయ్యన్నవాగు డీఈఈ

సెలవు రోజులోనూ కొనసాగిన ఇంటింటి సర్వే



అర్వపల్లిలో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్

అర్వపల్లి : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ఆదివారం కూడా కొనసాగింది. సర్వే సమయంలో ఇళ్లలో కొంతమంది ప్రజలు అందుబాటులో ఉండకపోవడంతో ఎన్యుమరేటర్లు ఇబ్బంది పడుతున్నారు. ఒక్కో ఇంటికి రెండుమూడు సార్లు తిరగాల్సి వస్తుందని ఎన్యుమరేటర్లు చెబుతున్నారు. మండల వ్యాప్తంగా 81 మంది ఎన్యుమరేటర్లు ఇంటింటికీ తిరిగి సర్వే చేస్తున్నారు. ప్రజలు అందుబాటులో ఉండి పూర్తి వివరాలను అందించాలని తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాసులు కోరారు.

గ్రామాల్లో ఎటుచూసినా ప్లాస్టిక్ భూతమే!



అర్వపల్లి దేవాలయం సమీపంలోని కోనేరులో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు

అర్వపల్లి : ప్లాస్టిక్ భూతం రోజురోజుకూ పెరుగుతోంది. ఎటుచూసినా గ్రామాల్లో ప్లాస్టిక్ సంచులు, వ్యర్థాలు కుప్పలుకుప్పలుగా పడి ఉంటున్నాయి. ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రభుత్వం ఎన్నో రకాలుగా ప్రచారం చేస్తున్నా వాడకం పెరుగుతోంది. ప్లాస్టిక్ కవర్లపై నిషేధం ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే నష్టంపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మాదిగలను మోసం చేస్తున్న ముఖ్యమంత్రి



నియామక పత్రాలు అందజేస్తున్న నాయకులు

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి మాదిగలను మోసం చేస్తున్నారని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా కో ఆర్డినేటర్‌లు బోడ సునీల్ మాదిగ, కందుకూరి సోమన్న మాదిగ అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన కోదాడ మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీల నూతన కమిటీ ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడారు. ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన సమయంలో తెలంగాణలోనే మొదటగా వర్గీకరణ అమలు చేస్తామన్న సీఎం మాట నిలుపుకోలేదన్నారు. అనంతరం మండల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా పిడమర్తి చిన్న వెంకట్రావ్ మాదిగ, అధికారప్రతినిధిగా దుడ్డెల గోపికృష్ణమాదిగ, ఉపాధ్యక్షుడిగా చెరుకుపల్లి వెంకటరత్నం, ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా ఒగ్గు ఓసోబు మాదిగ, అధికారప్రతినిధిగా కలకొండ గురుప్రసాద్, ఉపాధ్యక్షుడిగా పిడమర్తి బ్రహ్మం ఞమాదిగలతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంఎస్పీ నియోజకవర్గ అధ్యక్షుడు ఏపూరి రాజుమాదిగ, పాముల శ్రావణ్, విక్రం, యాకోబు, ఉపేందర్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేద్దాం



మాట్లాడుతున్న తూమాటి వరప్రసాద్‌రెడ్డి

కోదాడరూరల్ : గ్రామాన్ని అభివృద్ధి చేసుకునేందుకు నాయకులందరూ కలిసికట్టుగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గుడిబండలో నిర్వహించిన ఆపార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి సహకారంతో గ్రామానికి కావాల్సిన సీసీరోడ్లు, డ్రెయినేజీ, నూతన పింఛన్‌లు, ఇందిరమ్మ ఇళ్లు, ఇళ్లస్థలాలను మంజూరు చేయించుకుందామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ పార్టీ అధ్యక్షుడు ఎండి.రఫీ, మాజీ సర్పంచ్ ఇర్ల నర్సింహారెడ్డి, తూమాటి నాగిరెడ్డి, నరోత్తమరెడ్డి, పులి రాజారావు, ఎండి.హసన్‌అలీ, నాగరాజు, సిద్ధయ్య, ప్రేమ్‌చంద్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

మోత్కూర్ : ప్రజా సమస్యలపై సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కల్లూరి మల్లేశం అన్నారు. మోత్కూర్ మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఆదివారం ఇంటింటికీ సీపీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎం పార్టీకి విరాళాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఇంటింటికీ సీపీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, కురిమేటి యాదయ్య, దొండ నాగరాజు, మెతుకు అంజయ్య, బండి రవి, పిట్టల చంద్రయ్య, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నాగారం : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కడియం కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పింఛన్లు పెంచుతామని, మహిళలకు రూ.2500 ఇస్తామని, రైతుభరోసా ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. కానీ నేడు ఇచ్చిన హామీలను అమలు చేయడంతో విఫలమైందని తెలిపారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు మారయ్య, మల్లయ్య, వెంకన్న, సైదమ్మ, పద్మ, భిక్షం, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి పరామర్శ



చంద్రమ్మను పరామర్శిస్తున్న డీసీసీ ఉపాధ్యక్షుడు యోగానందచారి

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండల కేంద్రానికి చెందిన బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్ తల్లి, సీనియర్ నాయకురాలు చంద్రమ్మకు ఇటీవల కాలుకు ఆపరేషన్ జరగడంతో ఆమెను ఆదివారం డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి పరామర్శించారు. పరామర్శించిన వారిలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపాక సత్యం, ఉపాధ్యక్షుడు పెసర సతీష్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శిగ నసీర్‌గౌడ్, నర్సింగ కృష్ణమూర్తి, దొనకొండ వెంకన్న, కుంభం బన్నీగౌడ్, బొరోజు ఉపేందర్, వల్లాల భాజ, మధు తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మోత్కూర్ : పట్టణానికి చెందిన పోల్కం శేషయ్యకి సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన రూ. 37,500 చెక్కును ఆదివారం కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి లబ్ధిదారుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ మెంబర్ గణగాని నర్సయ్య, కారుపోతుల వెంకన్న, నాయకులు జినుకల కనకయ్య, బద్దం నాగార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ సుదగాని పాండు, సమీర్, యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మెంట నగేష్, టౌన్ అధ్యక్షుడు కొణతం నరేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వెన్నెలను కలిసి శుభాకాంక్షలు

అర్వపల్లి : తెలంగాణ సాంస్కృతిక సారథి రాష్ట్ర చైర్‌పర్సన్‌గా నియమితులైన గద్దర్ కూతురు వెన్నెలను ఆదివారం హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసినట్లు అర్వపల్లికి చెందిన పూలే-అంబేద్కర్ ఆశయ పోరాటసమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య తెలిపారు. అర్హులైన కళాకారులను సాంస్కృతిక సారథి సభ్యులుగా నియమించాలని కోరినట్లు చెప్పారు.

శ్రీధర్మశాస్త్ర సేవాసమితి ఆధ్వర్యంలో అన్నదానం



స్వాములకు అన్నదానం చేస్తున్న డీఎస్పీ రవి

సూర్యాపేటటౌన్ : శ్రీ ధర్మ శాస్త అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో శబరినగర్‌లో అన్ని మాలధారణ స్వాములకు నిర్వహిస్తున్న అన్నదానం కార్యక్రమాన్ని ఆదివారం సూర్యాపేట డీఎస్పీ రవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నలభై రోజుల పాటు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించే అయ్యప్ప స్వాములకు శ్రీ ధర్మశాస్త్ర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో నిత్యాన్నదానం నిర్వహించడం హర్షణీయమన్నారు. పవిత్రమైన కార్తీక మాసంలో ఎటువంటి దానం చేసినా పుణ్యం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ ధర్మశాస్త్ర సేవాసమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీనిధి సంఘం డబ్బుల్లో వీబీకే చేతివాటం

మద్దిరాల : మండల పరిధిలోని పోలుమల్ల గ్రామానికి చెందిన సంఘబంధం 2 వీబీకే పరశురాములు బ్యాంకులో కట్టాల్సిన స్త్రీనిధి బకాయి డబ్బులను సభ్యుల నుంచి వసూలు చేసి కట్టకుండా చేతివాటం ప్రదర్శించాడని ప్రశాంతి సంఘం సభ్యులు గుర్రాల రేణుక, కంసాని శ్రీలత, పెండ్లి మమత, పద్మ ఆరోపించారు. ఆదివారం మద్దిరాల మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలో వారు మాట్లాడారు. ఇటీవల స్త్రీనిధి సీఆర్పీలు గ్రామానికి వచ్చి మీ ప్రశాంతి సంఘంపై ఇంకా రూ.1,75000ల బకాయి ఉందని వాటిని కట్టాలని చెప్పారని అన్నారు. కానీ మా బకాయి పూర్తయ్యి 8నెలల అవుతుందని, బకాయిలేదని చెప్పినా సీఆర్పీలు వినలేదని వాపోయారు. తీరా ఆ డబ్బులు ఏమయ్యాయని ఆరాతీస్తే వీబీకేనే తన అవసరాల కోసం వాడుకున్నట్లు ఒప్పుకున్నాడని అన్నారు. ఈ విషయమై ఏపీఎం మైసయ్యను వివరణ కోరగా.. వీబీకే కొన్ని సంఘాలకు సంఘం సభ్యులు డబ్బులు కట్టకపోవడంతో తన సొంత డబ్బులను చెల్లించానని, ఆ డబ్బులను వసూలు చేసి కడుతానని చెప్పినట్లు తెలిపారు. అయితే ఆ విషయాలతో మాకు సంబంధం లేదని, బకాయి డబ్బులను కట్టాల్సిందేనని నిలదీయడంతో ఈ నెల 11న చెల్లిస్తానని ఒప్పుకున్నాడని అన్నారు. 11వ తేదీన గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి అడగగా వచ్చే నెల 16వ తేదీ వరకు చెల్లిస్తానని గడువు కోరినట్లు తెలిపారు.

29న సూర్యాపేటలో సీపీఎం జిల్లా మహాసభ



ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : సూర్యాపేటలో ఈ నెల 29న సీపీఎం జిల్లా మహాసభ జరుగుతుందని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు దుగ్గి బ్రహ్మం, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శీను తెలిపారు. ఆదివారం పట్టణంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవంబర్ 30, డిసెంబర్ 1 తేదీల్లో ప్రతినిధుల మహాసభలు జరుగుతాయని తెలిపారు. మహాసభల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేణు, శ్రీను, అన్నపూర్ణ, సైదులు, రాము, రేణుక, కల్పన, నాగమణి, వెంకటయ్య, సావిత్రి, ప్రేమ్, కోటయ్య, కార్తీక్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కొనుగోలు కేంద్రంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సామేల్

అడ్డగూడూరు : రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. ఆదివారం అడ్డగూడూరు మండల పరిధిలోని చౌల్లరామారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. పలువురు రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యంలో నిబంధనల మేరకు తేమ శాతం ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ ఇందుర్తి వెంకటరెడ్డి, అశోక్ రెడ్డి, కడియం పరమేష్, శేఖర్ రెడ్డి, ప్రవీణ్, ఏపీఓ వెంకటేశ్వర్లు, ఏఓ పాండురంగాచారి, ఏఈఓ అక్షర, వీవీఏ తోట సుజాత, రమ, రైతులు లింగమల్లు, బాబు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.